ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం | 12 డిసెంబరు, 2024 | పేజీలు : 05

## గ్రూప్-2 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి



వివరాలు మేయిన్‌లో

# వంద ఎలుకలు తిన్న రాబంధు రేవంత్‌రెడ్డి

### సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః** వంద ఎలుకలు తిన్న రాబందు ,తీర్థయాత్రలకు పోయినట్లు ,దయ్యాలు వేదాలు వల్లించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి ఉందని మాజీ మంత్రి ,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. బుదవారం జిల్లా కేంద్రమైనసంగారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్‌తో కలిసి విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక్కనాడు జై తెలంగాణ అనలేదు. అమర వీరులకు పువ్వు పెట్టింది లేదన్నారు. ఉద్యమంలో ఏనాడు పాల్గొన్న వ్యక్తి కాదన్నారు. డిసెంబర్ 9 తెలంగాణ ప్రకటన కేసీఆర్ అమరణ దీక్ష ఫలితం ఎవరో దయ వల్ల తెలంగాణ వచ్చింది అనడం ఉద్యమ కారులను తెలంగాణ వారిని అవమానించడమేనన్నారు. తెలంగాణకు అడుగడునా అడ్డు పడ్డది కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్‌ది ,కాంగ్రెస్ ద్రోహుల చరిత్ర అని అన్నారు. ఆనాడు ఆంధ్ర లాబియింగ్ తలొగ్గి ఉన్న తెలంగాణ ను ఆంధ్రలో కలిపిందే కాంగ్రెస్ అన్నారు. ఫజల్ అలీ కమీషన్ సిపార్సులను తుంగలో తొక్కింది నెహ్రూ అన్నారు. 1969 ఉద్యమాన్ని ఇనుప కాళ్లతో తొక్కింది ఇందిరమ్మ రాజ్యం , కాంగ్రెస్ పోట్టన పెట్టుకున్న అమరులతో నిదర్శనం అసెంబ్లీ ముందు అమర వీరుల స్థూపమన్నారు. 369 మందిని కాల్చి చంపింది కాంగ్రెస్ పార్టీ అమాయకులను బలి తీసుకున్నదన్నారు. తెలంగాణ ప్రజా సమితిని కాంగ్రెస్‌లో కలుపుకొని ప్రజల ఆకాంక్షలను కాలరాసారన్నారు. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టుకుంటే పోరాటం చేయకుంటే అసలు తెలంగాణ మాటే లేదన్నారు. అసెంబ్లి లో తెలంగాణ పదం నిషేదించారు. నాటి పాలకులు ,తెలంగాణ బదులు వెనుకబడ్డ ప్రాంతం అనాలని హుఖుం జారీ చేసారు. 66 ఏండ్ల టీడిపి కాంగ్రెస్ పాలనలో జై తెలంగాణ అంటే పాపమన్నారు. అలాంటి సమయంలో కేసీఆర్ పార్టీ పెట్టారు. ఉద్యమాన్ని ముందుండి నడపించారు. 2004 లోహామి ఇస్తే కేంద్ర క్యాబినెట్ లో చేరారు. తెలంగాణ ఇవ్వక పోగా టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకునే ప్రయత్నం చేసారన్నారు. ఉద్యమాన్ని కాలరాసే ప్రయత్నం చేశారన్నారు. కేంద్రంలో మంత్రిగా ఉండి ఆర్ఎస్ ఎస్ ఆఫీస్ నుంచి ఆర్ఎస్ యూ ఆఫీసు దాకా తిరిగిండు , దేశంలో 32 రాజకీయ పార్టీలను ఒప్పించి ,మెప్పించి ప్రణబ్ ముఖర్జీ లేఖ ఇచ్చింది కేసీఆర్ అని ఇది చరిత్రలో వాస్తవమని తెలిపారు. ఆ సమయంలో ఇక్కడ వై.ఎస్ తెలంగాణ ఇవ్వడానికి సిగరెట్టా ,బీడా అన్నారు. హైదరాబాద్ పోవాలంటే పాస్ పోర్టు వీసా కావాలా అన్నారు. అయిన కేసీఆర్ తెలంగాణ కోసం నిరంతరం శ్రమించారు. అయిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఇవ్వలేదని తెలిపారు. చివరకు కేసీఆర్ మంత్రి పదవికి ఎం.పి పదవికి రాజీనామ చేసి ఉద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు. తెలంగాణ ఇవ్వకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. విద్యార్థుల ఆత్మబలి దానాలకు కారణం కాంగ్రెస్ అని వివరించారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఇచ్చి ఉంటే అంత మంది చనిపోయేవారా అని తీవ్ర బాదను వ్యక్తం చేశారు. అయితే నా శవ యాత్ర లేదంటే జైత్ర యాత్ర అని తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అని కేసీఆర్ ఉద్యమానికి కూర్చోంటే ఖమ్మం తరలించారు. ఖమ్మం జైల్లో పెట్టి ఉద్యమాన్ని అణిచి వేసే కుట్ర చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా అని నిలదీసి అడిగారు. డిసెంబర్ 9 ప్రకటన కేసీఆర్ పోరాటా ఫలితము కాదా అని ప్రశ్నించారు. చిదంబరం జయశంకర్ పోన్ చేశారు. జయశంకర్ కేసీఆర్ రాసి ఇచ్చింది చిదరంబ చదివారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం అయిందని ప్రకటించారు. 15 ఏండ్ల కింద చిదబంరం ప్రకటన వచ్చిందంటే అది కేసీఆర్ దీక్షా ఫలం అన్నారు. సోనియా గాంధీ దయతలచి ఇచ్చిందని అంటున్నారు. దయతలచి కాదు పోరాటం చేస్తే తప్పని పరిస్థితిలో తెలంగాణ వచ్చిందన్నారు. వెన్ను చూపి పారిపోయిన చరిత్ర రేవంత్‌రెడ్డి ది అన్నారు. తెలంగాణ గురించి మాట్లాడే నైతక హక్కు లేదన్నారు. అమరుల స్థూపం కూడా ఆవిష్కరించాం సచివాలయం ముందు అమరుల స్తూపం ముందు తెలంగాణ తల్లి కాంస్య విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేసారు. భారత మాత ఏ పార్టీ మార్చలేదన్నారు. మార్పు మార్పు అని ఏం చేసావని ప్రశ్నించారు. కేసీఆర్, కిట్ బందు , న్యూట్రిషన్ కిట్టు బంధు, దళిత ,బీసీ ,రైతు బందు బంద్‌పెట్టినారని ఎద్దేవ చేశారు. గురుకులాల్లో 49 మంది విద్యార్థులు చనిపోవడం నువ్వు తెచ్చిన మార్పు టీజీ చేయడం తెలంగాణ తల్లిని మార్చడం కాదు తెలంగాణ ద్రోహి చరిత్ర నీదే రేవంత్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మామిళ రాజేందర పట్నం మాణిక్యం, ఆర్ వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మీడియాపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### జర్నలిస్టులపైదాడి చేసిన మోహన్‌బాబుపై చర్యలు తీసుకోవాలి

### మోహన్‌బాబు పద్మశ్రీ ని వెనుక్కి తీసుకోవాలి



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** సినినటుడు మోహన్‌బాబు జర్నలిస్టులపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టియుడబ్లుజే సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రంగాచారి తెలిపారు. జర్నలిస్టుపై దాడికి నిరసనగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వసించి బస్టాండ్ వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా టియుడబ్లుజే జిల్లా అధ్యక్షుడు రంగాచారి మాట్లాడుతూ న్యూస్ చానేల్ కు చెందిన మీడియా ప్రతినిధిపై మోహన్‌బాబు దాడి హత్యాయత్నం చేయటానికి ప్రయత్నించినట్లు తెలిపారు. మోహన్‌బాబు సినిమాల్లోనే కాదు నిజజీవితంలో కూడ విలన్ అని అగ్రహం వ్యక్తం చేశారు. ఇది అప్రజాస్వామిక చర్య అని. పత్రిక స్వేచ్ఛను హరించటమే అని విమర్శించారు. వారి కుటుంబంలో జరుగుతున్న వ్యవహారాన్ని వాళ్లే పోలీస్‌స్టేషన్‌లో ఒకరిపై మరోకరు ఫిర్యాదు చేసుకొని వారే బయట పెట్టుకున్నారన్నారు. ఈసందర్భంగా మీడియా తప్పకుండ అక్కడ ఏంజరుగుతుందో తెలుసుకోవటం సహజమేనన్నారు. కవరేజ్‌కు వెళ్లిన మీడియా ప్రతినిధిపై మోహన్‌బాబు బౌన్సర్లతో దాడీ చేయించటం, కెమెరాలను ధ్వంసం చేయటం పూర్తిగా మీడియాపై జరిగిన దాడిగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి, చట్టాని పరిరక్షించాలని, పత్రిక స్వేచ్ఛను కాపాడాలన్నారు. ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తే ఈలాంటి చర్యలు పునరావృతం కావన్నారు. మోహన్‌బాబుకు ఇచ్చిన పద్మశ్రీని వెనుక్కి తీసుకోవాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జర్నలిస్టు సంఘం కార్యదర్శి అరుణ్‌కుమార్, జర్నలిస్టులు ఫయాజ్, ఆకుల పాండు, నాయిని సంజీవనిరెడ్డి, చిటుకుల మైసారెడ్డి, రమణారావు, రంగధాంపల్లి శ్రీనివాస్, రఘునందన్‌స్వామి, మజ్జుజ, దాస శ్రీనివాస్, ఐత శ్రీనివాస్, సుజిత్, గందే నాగరాజు, రాజబాబు, శివతేజ, జనార్దన్, సాజీద్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా, పకడ్బందిగా చేయాలి





వివరాలు మేయిన్‌లో

## క్రీడలలో రాణించాలి... సిఎం కప్ పొందాలి

**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండలంలో ఎంజెపి బాయ్స్ పాఠశాల క్రీడా ప్రాంగణంలో సిఎం కప్ 2024 క్రీడల సందర్భంగా మండల స్థాయిలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో ఆటలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని అన్నారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో ఉంటూ సాధించాలనే సంకల్పం ఉంటే దేనినైనా సులువుగా సాధించుకోవచ్చని తెలిపారు. ఎందరో పేదింటి బిడ్డలు ఉన్నతమైన స్థానం పొంది తల్లి దండ్రులతో పాటు గురువులకు మంచి పేరు సంపాదించిన వాళ్ళు ఎందరో ఉన్నారని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న క్రీడలలో రాణించి సిఎం కప్ పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్ కుమార్, సిఐ హరికృష్ణ, మండల విద్యాధికారి రామ్ కిషన్ రాజు, ఎంపిఓ రవి, ఎంజెపి పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవీందర్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్, ఎంజెపి గర్ల్స్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ మండలంలోని ఆయా గ్రామాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి సేవించినా, విక్రయించినా కఠిన చర్యలు



**ప్రజాపక్షం/కొడకండ్ల:** గంజాయి సేవించినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని సీఐ మహేందర్‌రెడ్డి అన్నారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం మండలంలోని గుమ్మలబండా తండా వద్ద ఒక వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీస్ సిబ్బంది అతన్ని పట్టుకుని విచారించగా అతని వద్ద గంజాయి దొరికిందన్నారు. నిందితుడు దీపక్ కుమార్ మండల్ బిహార్‌కు చెందిన వాడుకాగా అతని వద్ద ఉన్న 10 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చింతరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## కో ఆపరేటివ్ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నెహ్రూపార్క్ ఆవరణలో నూతనంగా ఏర్పాటుచేసిన వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్‌ను చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావుతో కలిసి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ కో ఆపరేటివ్ బ్యాంక్ బ్యాంకింగ్ రంగంలో అగ్రగామిగా నిలవాలని కోరారు. అనంతరం వారు బ్యాంక్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ నాయకులు పాల్గొన్నారు.

## దళితులకు అంబేద్కర్ అభయ హస్తం అమలు చేయాలి



**ప్రజాపక్షం/ధర్మసాగర్:** దళితులకు అంబేద్కర్ అభయ హస్తం అమలు చేయాలని హనుమకోండ జిల్లా డిఎచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్ అన్నారు.ధర్మసాగర్ మండలకేంద్రములోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం డిఎచ్ పిఎస్ జాతీయ రెండవ మహాసభల కరపత్రాలను ధర్మసాగర్ డిఎచ్ పిఎస్ మండల కార్యధర్శి మునిగాల రత్నం అధ్యక్షత విడుదల చేవారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హనుమకోండ జిల్లా డిఎచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్ విచ్చేసి విడుదల చేసిన అనంతరం వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో దళితులకు అంబేద్కర్ అభయా హస్తం పేరుతో 12 లక్షల రూపాయలు ఇస్తామాని వాగ్దానాన్ని చేయటం జరిగిందని వేంటనే అమలు చేయాలని ప్రభుత్వని డిమాండ్ చేశారు.దళితులకు ఇందిరమ్మఇండ్లు కేటాయించాలని కోరారు.దేశంలో మత విద్వేషాలు గ్రామాల్లో కుల ఘర్షణలు మినహా బిజెపి ధళితుల చేసింది ఏమి జరగలేదని అన్నారు దేశ ప్రజల గుడెకాయ లాంటి భారత రాజ్యాంగాన్ని రద్దుచేయడానికి ప్రయత్రాలు జరుగుతున్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా దళితులకు ఆర్థిక రాజకీయ సామాజిక హక్కుల పరిరక్షణ సామాజిక న్యాయం కోరకు కులవివక్షత కులనిర్మూలనకోసం ఎస్సి సబ్ ప్లాన్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వని డిమాండ్ చేశారు.దళితుల అభివృద్ధికి కేటాయించిన నిధులు దారి మళ్లించకుండా స్వయం ఉపాధి పధకాలు అమలు చేయాలని కోరుతు దేశవ్యాప్తంగా ఆందోళనపోరాటాలు నిర్వహించుటకు జనవరి5,6,7తేదిలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్,ఖైరతాబాద్‌హైదరాబాద్‌లో జరుగుతున్నాయని దేశవ్యాప్తంగా 1000మంది ప్రతినిధులు హాజరవుతున్నారని ఈమహాసభలకు విజయవంతం కోరకు ఆర్థిక సహాయ సహకారాలు అందించలని కొరారు. ఈకార్యక్రమములో సిపిఐ సీనియర్ నాయకులు బట్టు మల్లయ్య,కోట్టే ప్రభాకర్,చిలుక బాబు, రాజాపు దేవన్న హసన్‌పర్తి మండల ఉపాధ్యక్షులు బోడిగ కమలాకర్, జేమ్స్,సారయ్య,సంజీవ మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గన్నారు.

## ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలం




**ప్రజాపక్షం/నిజాంపేట్:** ఆరు గ్యారంటీల అమలు చేయాలని అడిగితే కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపుగా అక్రమ అరెస్టులు చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన శౌకత్ పల్లి తాండ గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సబండ వర్గాలు ఊరు రా తల్లి తెలంగాణ విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలను మార్చి సెక్రటేరియట్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అప్పటి తెలంగాణ తల్లి విగ్రహాన్ని చూస్తే రెండు చేతులతో దండం పెట్టేలా ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన విగ్రహానికి నగలు లేకుండా బోసిపోయి నిరుపేదల కనిపిస్తుందన్నారు. తల్లి తెలంగాణ విగ్రహానికి సంబంధించిన నగలను ఆరు గ్యారెంటీ ల కోసం సీఎం రేవంత్ రెడ్డి తాకట్టు పెట్టారని బిఆర్ఎస్ పార్టీ పక్షాన నిలదీస్తున్నామన్నారు. హామీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతా హామీలను నీరు గార్చిందన్నారు. రైతులకు రుణమాఫీ కాక రైతుబంధు పడక ఇబ్బందులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని, స్థానిక ఎన్నికలు సర్పంచ్, జెడ్పిటిసి, ఎంపీటీసీ,ఎన్నికలలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా దక్కదు అన్నారు. రాష్ట్రంలో రాష్ట్ర ప్రజలు కేసీఆర్ సారే మళ్లీ రావాలని కోరుతున్నారన్నారు. స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ పుంజుకొని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే గెలుపొందుతారన్నారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మరణించిన మడవత్ దూరి,కొంతం రాజయ్య, అలాగే నమస్తే తెలంగాణ రిపోర్టర్ కట్ట ప్రభాకర్, తల్లి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఇరువురి కుటుంబాలకు 5000 రూపాయల చొప్పున 15 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అందే కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు గోపరి నర్సింలు, సంగు స్వామి, మాజీ ఎంపీటీసీలు చింతల స్వామి,సుదర్శనం, మావురంరాజు,రాజు నాయక్, నరేందర్ నాయక్,నగేష్,పత్తి నాయక్, భాస్కర్ నాయక్,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## 'డబుల్ ఇండ్లు' కేటాయించడంలో నిర్లక్ష్య ధోరణిని



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భాస్కర గడ్డలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలికట్ రాజయ్య మాదిగ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ జిల్లా సమావేశానికి అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ, భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భాస్కర్ గడ్డ లో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లను బాధితులకు వెంటనే కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలోనే లబ్ధిదారులను గుర్తించి వారికి లాటరీ సిస్టంలో డ్రా తీసి రూములు అలాట్మెంట్ చేసి రూమ్ నంబర్స్ కూడా కేటాయించడం జరిగిందని, ఇది జరిగిన అనంతరం ఎన్నికల కోడ్ రావడం వల్ల బాధితులకు పట్టాలు అందలేదనన్నారు. అయితే ఎన్నికల తర్వాత ప్రభుత్వం మారడంతో అప్పుడు కేటాయించిన లబ్ధిదారులను ఉద్దేశపూర్వకంగా తొలగించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు వారికి అనుకూలించిన వారికి ఇవ్వడం కోసం కుట్ర పన్ని స్థానిక ఎమ్మెల్యే, కమిషనర్ ఎవరికి కేటాయించ కుండా కాలయాపన చేస్తూ వస్తున్నారని ఆయన ఆరోపించారు. అనేక అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారుతున్నాయని, ఇప్పటికైనా వెంటనే లబ్ధిదారులకు తిరిగి ఆ డబల్ బెడ్ రూమ్ లను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణిగుంట్ల మహేష్ మాదిగ, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బచ్చల చిరంజీవి మాదిగ, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి మాదిగ, నితిన్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## 30 క్వింటాళ్ల బెల్లం, పటిక పట్టివేత




**ప్రజాపక్షం/దంతాలపల్లి:** మండలంలోని వరంగల్,ఖమ్మం జాతియా రహదారి పై పోట్రోలింగ్ నిర్వహిస్తున క్రమంలో బుదవారం ఇంట్రా వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాల బేల్లం,1క్వింటా పట్టిక పట్టు బడినట్లు ఎస్సై పిల్లల రాజు తెలిపారు.ఈ పట్టుబడిన వాహనని పోలీస్ స్టేషన్‌కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు అయాన తెలిపారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం పెరుగుతుంది



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** క్రీడలతో మానసిక ఉల్లాసం పెరుగుతుందని గజ్వేల్ ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జగదేవ్‌పూర్‌లో బాలుర ఉన్నత పాఠశాలలో సిఎం కప్ క్రీడ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడకారులను పోత్సహించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం సిఎం కప్ క్రీడ పోటీలను నిర్వహిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడ కారులు తమ క్రీడ నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఈ పోటీలు దోహదపడతాయని తెలిపారు. క్రీడా పోటీల్లో పాల్గొనే ప్రతి విద్యార్థి గెలుపోటములు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అనంతరం క్రీడ జ్యోతిని వెలిగించి సిఎం కప్ పోటీలను ప్రారంభించారు. కాగా కోకో, కాబడ్డిలో బాలికల విభాగంలో గెలుపొందిన విజేతలకు మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణమోహన్,ఎంపిడిఒ యాదగిరి, ఎంఈఒ మాదవరెడ్డి, ఎంపిపి మాజీ అధ్యక్షులు మాలేషంగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉలవ పంట.. సాగు రైతుకు శ్రేయస్కరం

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** రైతు తక్కువ నీటి వినియోగంతో మంచి ఆదాయం పొందడానికి ఉలవ పంట సాగు అత్యంత శ్రేయస్కరం అని సిద్దిపేట అర్బన్ మండల వ్యవసాయ అధికారి శ్రీనాథ్ అన్నారు. బుధవారం అర్బన్ మండలంలోని బక్రిచెప్యాల గ్రామంలో రైతులు వర్షాధార పంటగా ఉలవ పంట సాగు చేసిన పంటను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో మంచి ఆదాయం పొందవచ్చని,పశుగ్రాస పంటగానే కాకుండా ఎన్నో పోషకాలు కలిగి ఉండి ఆరోగ్యదాయకమైన పంటగా ఉలువ పేరుగాంచినదన్నారు. ఉలువపంట దక్షిణ భారతదేశంలోని లేటరిటిక్ నేలపై తక్కువ సారవంతమైన నేలలో కూడా పంట పండుతుందన్నారు. క్షారత్వం లేని తేలికపాటి నేలల నుండి బరువైన నేలల వరకు విస్తారమైన నేలల్లో కూడా పంట పండించవచ్చన్నారు. ఈ పంటను సెప్టెంబర్ నుండి నవంబర్ నెలల మధ్య విత్తనాలు విత్త వచ్చని,విత్తనాలు ఒక హెక్టార్‌కు 25 30కిలోలు విత్తుకోవాలన్నారు. తెలంగాణ నేలలకు పాలెం 1,పాలెం2,పిహెచ్‌జి9 మేలైన రకాలు అని తెలిపారు.

## రిపోర్టర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వరంగల్ రాజ్ న్యూస్ రిపోర్టర్ మట్ట దుర్గా ప్రసాద్ తండ్రి కనకారావు మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు కనకారావు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. తక్షణ సాయంగా రూ. 25 వేలు ఆర్థిక సాయం అందచేశారు. వారి కుటుంబానికి కొండా దంపతుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## అదుపు తప్పి చెరువులో పడిన కారు ఒకరు మృతి



ప్రజాపక్షం/నర్సంపేట : నర్సంపేట మండలంలోని మాధన్నపేట చెరువు కట్టపై ఒక కారు అదుపు తప్పి చెరువులో పడిపోయింది. చెరువులో పడి మునిగి పోయిన కారులో డ్రైవర్ తో పాటు మరో వ్యక్తి ఉండగా ఒకరు డోరు తీసుకుని బయటకు రాగ మరొకరు చెరువులో గల్లంతయ్యాడు. దీంతో సమాచారం అందుకున్న నర్సంపేట పోలీసులు గజ ఈతగాళ్ళతో చెరువును గాలించి చర్యలు చేపట్టారు. మృతదేహం లభ్యం కాగా మృతుడిది మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలానికి చెందిన మిరియాల విష్ణు (28)గా గుర్తించారు. మృతుడు వ్యవసాయ విస్తార్నాధికారిగా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గీతా జయంతి వేడుకలు



ప్రజాపక్షం/నర్సంపేట : పని చేయడంపైన మాత్రమే మనకు అధికారము ఉంది కానీ, దాని ఫలితం పై లేదని భగవాన్ శ్రీకృష్ణుడు భగవద్గీతలో చెప్పిన ఈ అద్భుతమైన మాట ప్రతి ఒక్కరం మన జీవితాలకు అన్వయించుకున్నప్పుడు జీవితంలో నిరాశా నిస్పృహలు మన దరి చేరవని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్‌రెడ్డి అన్నారు. గీత జయంతి సందర్భంగా లక్నేపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, శివనందిని, అద్వైత, అవని ల కూచిపూడి నృత్యాలు ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో భాగంగా భగవద్గీత శ్లోకాలు, చిత్రలేఖనం, భక్తి పాటలు అను అంశాలపై పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.డి.రియాజుద్దీన్, యాకూబ్ రెడ్డి, ప్రదీప్, భవానీ చంద్ , విశాలాక్షి, అనిల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాదుల పైపులైన్ లీకేజి



ప్రజాపక్షం/హసన్‌పర్తి : హసన్ పర్తి మండల పరిధి హసన్ పర్తి నుండి జయగిరికి వెళ్ల రోడ్ మార్గంలో కాకతీయ కెనాల్ వద్ద గత పది రోజుల నుండి దేవాదులపైపులు లీకై నీర్ వృధాగాపోవుచున్నవి. దేవాదుల పైపు లైనుకు సంబంధించినటువంటి అధికారులు లీకేజ్ అయి పైపుల నుండినీరు వృధాగా పోతున్న ఇప్పటివరకు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా పైపుల నుండి నీరు పోతున్న పరిసర ప్రాంతాలకు దగ్గరికి దేవాదుల పైపులైన్ కు సంబంధించిన అధికారులు వెళ్లి పైపులైను మరమ్మతులు చేయాలని ఇరుపక్కల ఉన్నటువంటి రైతులు అధికారులను కోరుచున్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



ప్రజాపక్షం/మద్దూరు/ధూళిమిట్ట : సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతీ ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మద్దూరు ట్రైనీ ఎస్ఐ సౌజన్య, ఎ ఎస్ఐ విజయ్ కుమార్‌లు అన్నారు. సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు కర్ణాకర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సైబర్ క్రైమ్ కట్టడికి పోలీసుల ప్రత్యేక కార్యక్రమంలో మద్దూరు ట్రైనీ ఎస్ఐ సౌజన్య, ఎ.ఎస్ఐ విజయ్ కుమార్‌లు పాల్గొని మాట్లాడుతూ... సైబర్ నేరాలు ఒవైపు మాదక ద్రవ్యాలకు (డ్రగ్స్‌కు) మరోవైపు, చితైతున్న ఒక్కో కుంటుబాలకన్నీటి దీనగాధలు ఎన్నో ఉన్నాయని, వాటి అన్నింటికి చెక్ పెట్టాలంటే సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల నివారణ ప్రతిఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు. యువత చిన్న వయస్సులో మద్యం, గంజాయికి అలవాటుపడి సమాజంలో కీడు చేస్తూ మందలిస్తున్న వ్యక్తులనే కాకుండా కన్నవారిపై దాడులకు పాల్పడుతున్న సంఘటనలు ఎదురౌతున్నాయని, దీనికి తోడు స్మార్ట్ ఫోన్‌ల వల్ల సోషల్ మీడియాకు విద్యార్థులు, యువత బానిసలుగా మారుతున్నారని, మొబైల్ వ్యసనం చిన్నారుల నుండి యువత వరకు విచ్చలవిడిగా వాడడంతో తోటి వారితో విలువలతో కూడిన విద్యకు, బంధాలకు దూరంగా, ఒంటరితనానికి అలవాటు పడుతున్నారని పేర్కొన్నారు. వాటి అన్నింటికి చెక్ పెట్టాలంటే మాదక ద్రవ్యాల నివారణ, విద్యార్థులను స్మార్ట్ సెల్‌ఫోన్‌ల దూరంగా ఉంచడం తల్లిదండ్రులు బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. అవగాహణతో పాటుగా అచరణతోనే విద్యార్థులను, యువతను సైబర నేరాలకు, డ్రగ్స్‌కు దూరంగా ఉంచగలం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండులతో పాటుగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిద్దిపేట కేంద్రీయ విద్యాలయంలో క్రీడాదినోత్సవం



ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో క్రీడ దినోత్సవం ( స్పోర్ట్స్ డే) బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్‌తో ఆకట్టుకున్నారు. విద్యార్థులు పలు రకాలుగా క్రీడ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. చిన్నారులకు పరుగు పందేం, నిమ్మకాయ చెంచ, కోన్ పరుగు, కప్పదూకుడు, పరుగు లాంటి క్రీడపోటీలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు యోగాఆసనాలు ప్రదర్శించి అబ్బురపర్చారు. కొంత విద్యార్థులు నృత్య ప్రదర్శనలు, సాంసృతిక ప్రదర్శనలతోఆకట్టుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాఫ్ట్‌బాల్ అంతర్జాతీయ క్రీడకారిణులు పూజ యాదవ్,వైష్ణవిలు హాజరై విజేతలకు బహుమతులు అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి ఏదైన క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. ప్రతి విద్యార్థికి చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. క్రీడల్లో విరివిగా పాల్గొనటం ద్వారా వారిలో క్రమశిక్షణ అలవడుతుందన్నారు. క్రీడలో గెలుపు, ఓటమిలు క్రీడ స్పూర్తితో స్వీకరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సూర్యప్రకాశ్, వ్యాయామోపాధ్యాయులు భూమయ్య, రాజు, అధ్యాపకులు సిమ్రాన్, పింకి, పంకజ్,మండల్ తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ తర్వాతే ఉద్యోగ నియామకాలు జరపాలి



ప్రజాపక్షం/నెక్కొండ: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో ఎమ్మార్పీ ఎస్ మండల సమావేశం బుధవారం జరిగింది. సభాధ్యక్షులు తడుగుల విజయ్ సమావేశానికి సభాధ్యక్షులుగా వ్యవహరించాగ ముఖ్య అతిథి దళితరత్న కళ్ళపెల్లి ప్రణయ, దీప్ మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, కట్ల రాజశేఖర్ ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా, అధ్యక్షులు, ఈదునూరి వెంకటేశ్వర్లు, చెన్నకేశవులు నెక్కొండ మండల ఎమ్మార్పీఎస్ గారలు మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకువచ్చిన తరువాతనే ఉద్యోగాలు భర్తీ చేయాలని, సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలబెడతామని అసెంబ్లీ లో ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసి మాదిగలకు అన్యాయం చేశారని వారు అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ కేటగిరి లోని టీచర్ పోస్టుల్లో 80 పైగా మాలలకే చెందాయని వారు అన్నారు. రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ, కేటగిరిఉద్యోగాలన్నీ మాలలకు దోచిపెడుతున్నాడని వారు ఆరోపించారు. తక్షణమే ఉద్యోగాల భర్తీ నిలిపివేయాలని వారు అన్నారు. ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేస్తామని అవసరమైతే అందుకు ఆర్డినెన్సు తీసుకువస్తామని అసెంబ్లీలో ప్రకటించిన రేవంత్ రెడ్డి ఆ ప్రకటనకు ఎందుకు కట్టుబడి లేడో అని వారు ప్రశ్నించారు. కమిటీలు, కమిషన్ల పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని, అప్పటి వరకు ఉద్యోగ నియామకాలన్నీ నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈదునూరి ప్రభాకర్, రమేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు విద్యార్థుల నడవడికను గమనించాలి



ప్రజాపక్షం/జనగామ టౌన్: తల్లిదండ్రులు విద్యార్థుల నడవడికను గమనించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నామని పావని కుమారి అన్నారు. బుధవారం ప్రిన్సిపల్ అధ్యక్షతన తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశం నిర్వహించగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మానసిక వికాసానికి, మానవతా విలువలపై అవగాహన కార్యక్రమాలు, క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు గురికాకుండా తల్లిదండ్రులు వారిని గమనించాలన్నారు. వచ్చే ఇంటర్ పరీక్షలలో విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించాలంటే అధ్యాపకులతో తల్లిదండ్రుల సహకారం ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకుల బృందం, అధ్యాపకేతర బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 'ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్' పై విద్యార్థులకు అవగాహన సదస్సు



ప్రజాపక్షం/నర్సాపూర్: నర్సాపూర్ కేంద్ర ప్రభుత్వ సహకారంతో హ్యాండ్ క్రాఫ్ట్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ పై నర్సాపూర్ పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా అసిస్టెంట్ డైరెక్టర్ సువర్చల, చంచల్ పాల్ డెవలప్మెంట్ కమిషనర్ అరుణలు హాజరై ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యార్థి దశలో విద్యతోపాటు ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ ద్వారా విద్యార్థులకు జ్ఞానాన్ని పెంచుతాయని వారు గుర్తు చేశారు. అదేవిధంగా కుట్టు మిషన్ ద్వారా పెయింటింగ్ చెక్కలతో బొమ్మలు తయారు చేసే విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఇలాంటి అవగాహన సదస్సులను విద్యార్థులు పాఠశాల యాజమాన్యాలు సద్వినియోగం చేసుకోవాలని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రదీప్, ప్రిన్సిపాల్ రేఖ ఉపాధ్యాయులు సబిత రామ్ చందర్, భాషా మియా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ మండల స్థాయి పోటీల బహుమతుల ప్రదానం

ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండల కేంద్రంలోని గుడ్ షెఫర్డ్ హైస్కూల్ లో నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు విజయవంతంగా ముగిసాయని ఎంపీడీవో రాజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీల్లో కబడ్డీ కోకో, వాలీబాల్, నిర్వహించగా కబడ్డీ పోటీల్లో చల్మెడ గ్రామ యువకులు ప్రథమ స్థానంలో నిలువగా.ద్వితీయ స్థానంలో నార్లాపూర్ గ్రామ యువకులు నిలిచారు. కోకో పోటీల్లో మొదటి స్థానం నిజాంపేట,రెండవ స్థానం నందిగామ నిలిచాయి. వాలీబాల్ మొదటి స్థానం నగరం, రెండో స్థానంలో నస్కల్ గ్రామం నిలిచింది.ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జట్లులను జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. మండల స్థాయి క్రీడా పోటీల్లో గెలుపొందిన యువకులు జిల్లా స్థాయిలో గెలుపొంది మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ యాదగిరి, ఎస్సై శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మార్వో సీనియర్ అసిస్టెంట్ రమేష్, ప్రధానోపాధ్యాయులు రమేష్, వందన, మహేశ్వర్, శ్రీకాంత్, సాగరిక,ఉపాధ్యాయులు నవీన్ రత్నాకర్, కార్యదర్శులుఆరిఫ్ ఉస్సేన్, యాదవ లక్ష్మి, ప్రశాంత్ గౌడ్, సావిత్రి, నాగలక్ష్మి, పిటిలు ప్రవీణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటా



ప్రజాపక్షం/రాయపర్తి: కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త ఎండి మన్సూర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా బుధవారం బిఆర్ఎస్ పార్టీ నుండి మంజూరైన 2 లక్షల రూపాయల బీమా చెక్కును మృతుని భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశం లోనే పార్టీ కార్యకర్తలను కాపాడుకోవడంలో బిఆర్ఎస్ పార్టీ ముందుంటుందని అన్నారు. ఇటీవలే దేవరుప్పుల లో నష్టపోయిన రైతుకు 5 లక్షలు, పాలకుర్తి లో చనిపోయిన శ్రీను కుటుంబానికి 3 లక్షలు ఇచ్చిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కంటికి రెప్పలా కాపాడుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహ నాయక్, డిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మాజీ రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు ఉపాధ్యక్షుడు ఎండి నయీమ్, మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, ప్రధాన కార్యదర్శి చందు రాము, మండల నాయకులు పోగుల కొండ గుర్ల గురునాథం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ సత్యనారాయణకు పరామర్శ



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః** మాజీ ఎమ్మెల్సీ, టీ,ఎస్పీ,ఎస్సీ మాజీ సభ్యులు ఆర్ సత్యనారాయణను మాజీ మంత్రి హరీష్‌రావు పరామర్శించారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతున్న మాజీ ఎమ్మెల్సీ, టీఎస్పీఎస్సీ మాజీ సభ్యులు ఆర్ సత్యనారాయణనను సంగారెడ్డి పట్టణంలోని మాజీ మంత్రి హరీష్‌రావు, స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌లు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు ఈసందర్బంగా వీరు సత్యనారాయణ యోగక్షేమాలు గురించి ,అందిస్తున్న చికిత్స గురించి వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. సత్యనారాయణ అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని హరీష్‌రావు ఆకాంక్షించారు.

# నూతన పిఎసిఎస్ భవనానికి భూమి పూజ

**ప్రజాపక్షం/ కొండాపూర్ ః** మండల కేంద్రమైన కొండాపూర్ లో ఎస్ డీ ఎఫ్ నిధుల ద్వారా 36 లక్షల రూపాయలతో నూతనంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన కార్యాలయానికి భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమానికి సిడిసి చైర్మన్ రాంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ వై .ప్రభు ,మార్కెట్ కమిటీ చైర్మన్ సదాకుల కుమార్, పిఎసిఎస్ చైర్మన్ మాణిక్ రెడ్డి, తాజా ,మాజీ ఎంపిటీసీ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**ప్రజాపక్షం/హత్నూరః** హత్నూర మండలం కోడిప్యాక గ్రామానికి చెందిన మల్లారెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాదపడుతూ చికిత్స నిమిత్తం సీఎంఆర్ ఎఫ్ సహాయ నిదికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన 60 వేల చెక్కును ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా వారికి అందజేశారు. పేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కు ఎంతో మేలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వావిలాలల నర్సింలు, కొన్యాల నరసింహరెడ్డి, అగమయ్య ,బాలు యాదవ్ ,సురేష్‌గౌడ్, అర్జున్ ,సాజిత్, కృష్ణాగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే సునితా రెడ్డి

**ప్రజాపక్షం/హత్నూరః** హత్నూర మండలంలోని మాదుర గ్రామ శివారులో వెలసిన శ్రీశ్రీశ్రీ దత్తాచల క్షేత్రాన్ని ఎమ్మెల్యే సునితా రెడ్డి సందర్శించుకున్నారు. ఆలయ పాలకులు సభాపతి శర్మ సాదరంగా స్వాగతం పలికారు ఈ సందర్బంగా భక్తి గీతాలు ఆలపిస్తే పాద యాత్రగా ఆలయంలోకి వెళ్తున్న పన్యాల చౌటకూర్ గ్రామాల భక్త బృందంతో కలిసి భజన సంకీర్తనలు చేస్తూ ఆ దత్తాత్రేయుని దర్శించుకున్నారు. వారి వెంట మాజీ ఎం.పి.పి నర్సింలు ,నాయకులు నర్సింహ రెడ్డి, దామోదర్ రెడ్డి, పండుగ రవికుమార్ కిషోర్ తదితరులున్నారు.

# సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మంచాల తిరుపతి అనారోగ్యంతో మృతి

## నివాళులు అర్పించిన చాడ వెంకట్ రెడ్డి, తక్కళ్లపల్లి, నేదునూరి జ్యోతి



**ప్రజాపక్షం/బీమదేవరపల్లి :** మండలంలోని వంగర గ్రామంలో సిపిఐ హనుమకొండ జిల్లా కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ మంచాల తిరుపతి అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట రెడ్డి, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ల పల్లి శ్రీనివాస రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేదుమనూరి జ్యోతి, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, మాజీ హనుమకొండ జిల్లా కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్,మండ సదాలక్ష్మి ,జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి,మద్దెల ఎల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మన్, మునిగాల బిక్షఫతి,నాయకులు బత్తిని సదానందం, నేదునూరి రాజమౌళి, ఆదరి రమేష్, రావుల తిరుపతి, బోడ బాలరాజు, మర్రి శ్రీనివాస్, తదితరులు మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చాడ, తక్కళ్లపల్లి మాట్లాడుతూ మండలంలో మంచి నాయకున్ని కోల్పోయామని అన్నారు. మండలంలో గ్రామం వంగర లో కామ్రేడ్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు మంచాల తిరుపతి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉండి బుధవారం మృతి చెందగా నివాళులు అర్పించారు. పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వారిలో గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ శంకర్ నాయక్, ఎన్ఎఫ్ఐడబ్ల్యు నాయకులు గడ్డం లలిత, మహేంద్ర, హనుమకొండ మండల కార్యదర్శి కేశపోయిన శ్రీనివాస్,హసన్పర్తి మండల సిపిఐ కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, ఎర్ర కుమారస్వామి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు సంతాపాన్ని వ్యక్తం చేసినారు.వారి కుటుంబానికి ధైర్యాన్ని నింపినారు.కరీంనగర్ ఉమ్మడి జిల్లా విద్యార్థి నాయకునిగా తెలంగాణ విప్లవ ఉద్యమంలో పని చేసి పలు కార్మిక సంఘాలకు నాయకునిగా, ప్రస్తుతం భారత కమ్యూనిస్టు పార్టీ హనుమకొండ జిల్లా సమితి సభ్యునిగా పనిచేస్తున్న మంచాల తిరుపతి మృతి పార్టీకి తీరని లోటు అన్నారు.

# ఈనెల 14న భూపాలపల్లి లో మంత్రుల పర్యటన

## హెలీప్యాడ్ నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే





**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ఈనెల 14న భూపాలపల్లి నియోజకవర్గంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ పర్యటన ఉంటుందని, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. బుధవారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం రామన్నగూడెం క్రాస్ వద్ద హెలీ ప్యాడ్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ, పోలీసు అధికారులు పలు సూచనలు చేశారు. హెలీప్యాడ్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులకు సూచించారు. నిర్మాణ పనులు జాబ్ ఏం చేయకుండా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆర్ అండ్ బీ డీఈ గౌస్ పాషా, చిట్యాల సర్కిల్ సిఐ మల్లేష్, రేగొండ ఎస్సై సందీప్ కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

# వరంగల్ నగర అభివృద్దిపై ప్రత్యేక దృష్టి



**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** వరంగల్ నగర అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ , వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనలో అక్కడి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అనేక హామీలు ఇచ్చారని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని వరంగల్ నగర అభివృద్ధి పనులను యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా మంత్రులు కొండా సురేఖ, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా వరంగల్ నగర అభివృద్ధి, ఐఆర్ఆర్, ఓఆర్ఆర్ , భద్రకాళి చెరువు, విమానాశ్రయం తదితర అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రతి ప్రాజెక్టు కు సంబంధించిన డీపీఆర్ లను త్వరితగతిన తయారు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వరంగల్ నగరంలో నిర్మించే రింగ్ రోడ్డు జాతీయ రహదారులకు కనెక్టివిటీ ఉండేలా చూడాలని, ఈ ప్రాజెక్టుకు భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణను యుద్ధప్రాతిపదికన భద్రకాళి చెరువు శుద్ధీకరణపనులను వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రాధాన్యత క్రమంలో పనులను చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి దాన కిశోర్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ శ్రీదేవి, మైనింగ్ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారదా, పి. ప్రావీణ్య, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడిని ఆక్షేపిస్తూ ప్రజాపక్షాల నిరసన

**ప్రజాపక్షం/హుస్నాబాద్:** సినీనటుడు మంచు మోహన్‌బాబు ఇంటి వద్ద గత రెండు రోజులుగా జరుతున్న గోడవలను చిత్రీకరించేందుకు వెళ్లిన టి వి 9 విలేకరి పై మోహన్ బాబు దాడి చేసి సంఘటనను నిరశిస్తు బుధవారం హుస్నాబాద్ పట్టణంలో కాంగ్రెస్ ,బిజెపి, బిఅర్ ఎస్ పార్టీల నాయకులు జర్నలిస్టుల అధ్వర్యంలో అక్కన్నపేట చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తు దాడిని ఖండించారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ ,బిఅర్ ఎస్ పార్టీల నాయకులు కేడం లింమూర్తి మాట్లాడుతూ ప్రతికలపై దాడి చేయడం సరైంది కాదని నిజాలను వెలుగులోకి తెచ్చే పత్రిక స్వేచ్ఛను కాలరాయడం తీవ్రమైన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఅర్ ఎస్ అధికారప్రతినిధి ఐలేని మల్లికార్జున్‌రెడ్డి, ఫ్లోర్‌లిడర్ చిత్తారి పద్మరవిందర్, సుద్దాల చంద్రయ్య, మార్కెట్ కమీటి చైర్మెన్ తిరుపతిరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మెన్ చందు,కౌన్సిలర్లులు సరొజన రాజు, మైదం శెట్టి వీరన్న. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పిట్టల తిరుపతికార్యదర్శి,చల్లరాజు, గౌరవఅధ్యక్షుడు నన్నెఅజయ్‌కుమార్, తదితరులు పాల్గోన్నారు.

# మీడియాపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**ప్రజాపక్షం/కొమురవెల్లిః** హైదరాబాద్‌లోని జన్‌పల్లిలోని మోహన్ బాబు ఇంటి వద్ద విధులు నిర్వహిస్తున్న మీడియా ప్రతినిధులపై మంచు మైహన్ బాబు దాడి చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నామని కొమురవెల్లి ప్రెస్ అధ్యక్షుడు అంబడిపల్లి నాగరాజు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధులలో భాగంగా ఏదైనా ప్రశ్నిస్తే సంబంధిత ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఇంట్లో వారిపై ఉన్న కోపాన్ని మీడియా ప్రతినిధులపై చూపించడం ఏమిటని ప్రశ్నించారు.మీడియాపై భౌతికంగా దాడులకు పాల్పడితే సంహించేది లేదని, మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలన్నారు.దేశానికి నాలుగవ మూల స్తంభం అయిన జర్నలిస్టులపై దాడి చేయడం దుర్మార్గమని, సేవ్ జర్నలిజం అంటూ నినాదం తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..

**ప్రజాపక్షం/సిద్ధిపేట అర్బన్:** రోడ్డు ప్రమాదంలో వ్యకి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పొన్నాల గ్రామ స్టేజి వద్ద బుధవారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు పొన్నాలకు చెందిన కొత్తపల్లి శ్రీహరి (40) నర్సాపూర్ గ్రామంలోని తన బంధువుల ఇంటికి వెళ్తన్న క్రమంలో దుద్దెడ మదిర సెలంపు గ్రామానికి చెందిన చిలుముల రమేష్ మద్యం సేవించి తన మోటర్ సైకిల్‌పై అతి వేగంగ అజాగ్రత్తగ నడుపుకుంటు వచ్చి ఢీకొనగా కిందపడటంతో బలమైన గాయాలుకాగా వెంటనే స్థానికులు 108 అంబులెన్సు వాహనంలో సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మద్యం మత్తులో ప్రమాదానికి కారణమైన రమేష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య ఇచ్చిన పిర్యాధు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# గీతా జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః** హరే కృష్ణ స్వర్ణ దేవాలయంలో అత్యంత వైభవంగా గీతా జయంతి వేడుకలు నిర్వహించారు. భగవానుడైన శ్రీ కృష్ణుడు భగవద్గీత యొక్క అత్యున్న జ్ఞానాన్ని తనకు పరమ భక్తుడైన అర్జునుడి ద్వారా మానవాళికి అందించిన సందర్భానికి గుర్తుగా బంజారాహిల్స్ లోని హరే కృష్ణ స్వర్ణ దేవాలయంలో " గీత జయంతి" ని భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. గీతా జయంతిని ప్రపంచ వ్యాప్తంగా అందరూ అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకుంటూరు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిరాఘాటంగా జరిగిన సంపూర్ణ గీతా పారాయణంతో " గీతా జరిగిన సంపూర్ణ గీతా పారాయణంతో " గీతా జయంతి" వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా హరే కృష్ణ మూవ్మెంట్ హైదరాబాద్ అధ్యక్షులు శ్రీ సత్య చంద్రదాస ప్రభూజీ మాట్లాడుతూ దాదాపు 5 వేల సంవత్సరాల క్రితం శ్రీకృష్ణుడు తన ప్రియ భక్తుడైన అర్జునుడికి గీతా జ్ఞానాన్ని అందించినది ఈ రోజేనని భగవంతుని , భక్తుల సంతోషం కోసం గీతలోని 18 ఆద్యాయల నుండి మొత్తం 700 శ్లోకాలను పఠించడం ద్వారా ఈ పవిత్రమైన రోజును జరుపుకుంటామని ,మన జీవితంలోని అన్ని సమస్యలకు భగవద్గీత నుండి పరిష్కారం లబిస్తుందని చెబుతూ గీతా సందేశం ఒక నిర్దిష్ట మతానికి కులానికి ,దేశానికి పరిమితం కాదని ఇది సార్వత్రికమైనది అన్ని కాలాలకు వర్తింసుందని భగవద్గీత యొక్క శాశ్వతమైన సందేశాన్ని చదవడం ,ఆదరించడం ద్వారా ఏ వ్యక్తి అయినా జీవితంలో పరిపూర్ణతను సాదించగలరన్నారు. సాయంత్రం శ్రీ రాధా గోవిందులకు ,శ్రీ లక్ష్మి నరిసింహస్వామి వారికి జరిగిన మహా హారతితో వేడుకలు ముగిశాయి. ఈ ఉత్సవాలలో పలువురు భక్తులు పాల్గొని శ్రీ రాదా గోవిందుల ప్రసాదాన్ని స్వీకరించారు.